W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

28-10-2025

భద్రాద్రి కొత్తగూడెం







# బిఆర్ఎస్‌కు గుడ్‌బై

మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ ఎస్‌కి చెందిన 50 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్‌లో చేరాయి. ఈ కార్యక్రమం మణుగూరు శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో ఉత్సాహంగా జరిగింది.

08



# ఫలించిన మంత్రి తుమ్మల కృషి

## ఖమ్మం నగరానికి మంచినీటికి శాశ్వత పరిష్కారం

- రూ.200 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అద్భుత ప్రణాళికలతో మంచినీటి సరఫరా
- 8 నెలలు మున్నేరు నుంచి సురక్షిత నీరు, 4 నెలలు పాలేరు జలాశయం నుంచి గతంలో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా ఖమ్మం త్రీ టౌన్‌కు మంచినీరు
- ఖమ్మానికి లకారం నుంచి నీటి సరఫరా

అపర భగీరధుడు వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలించింది. ఖమ్మం నగర ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఆయన సంకల్పంకు అడుగులు పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం నగరానికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు శాశ్వత పరిష్కారం కోసం రూ.200 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జీవో నెంబర్.747 తేదీ 25.10.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు రూపకల్పనతో ఖమ్మం కార్పొరేషన్ ప్రజల కల సాకారం చేసిన అపర భగీరధుడిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖ్యాతి పెరిగింది.

ఖమ్మం, మహా 07

## మంత్రి తుమ్మల సంకల్ప ఫలితం

గతంలో మంత్రిగా ఉన్నప్పటి నుంచే ఖమ్మం నగర అభివృద్ధి పట్ల తుమ్మల నాగేశ్వరరావు గారు చూపిన చిత్తశుద్ధి, నిరంతర కృషి ఈరోజు ఫలితాలుగా మారాయి. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చే దిశగా ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకోవడం పట్ల నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల చూపిన చొరవ, కృషి ఫలితంగా కాంగ్రెస్ సర్కారు 200 కోట్లు కేటాయించిందని, ఖమ్మం నగర ప్రజలు ముఖ్య మంత్రికి, మంత్రి తుమ్మల కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ప్రశాంతంగా మద్యం టెండర్ల డ్రా ప్రక్రియ

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మద్యం టెండర్ల డ్రా ప్రక్రియ కొలహా లంగా ప్రశాంతంగా విజయ వంతం గా ముగిసింది. సోమవారం కొత్త గూడెం క్లబ్‌లో మద్యం దుకాణాల కేటాయింపు కార్యక్రమం జరిగింది.



06

# నరకయాతనగా గుంతల రోడ్లు

ములకలపల్లి మండల కేంద్రంలోని రోడ్ల దుస్థితిపై బిఆర్ఎస్ నేతలు సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు, అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.



08



# కదం తొక్కిన ఐద్వా

- మహిళలపై దాడులను అరికట్టాలి
- మహిళా హక్కులకు రక్షణ కల్పించాలి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

ఐద్వా డివిజన్ మహాసభలను సత్తుపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల భవనం నుండి కల్పతరువు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.




04

# కమిషన్ల కోసం పనిచేసే మంత్రులను భర్తరఫ్ చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో కమిషన్ల కోసమే పనిచేసే మంత్రులను బర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రథయాత్ర సోమవారం ఖమ్మం చేరుకుంది.

## జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రేపు తలవెంట్రుకలు సేకరించేందుకు వేలంపాట



**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, జీళ్ళ చెరువు గ్రామంలో వెలసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 2 ఏళ్ళ తలవెంట్రుకలు సేకరించేందుకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి-లక్ష్మినారాయణ, ఈవో జగన్మోహన్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న మంగళవారం ఉదయం 11గంటలకు ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహిస్తామని, ఆసక్తి కల్గినవారు ముందుగా రూ.1లక్ష డిపాజిట్ చెల్లించి వేలంపాటకు హాజరుకావాలని కోరారు. జనవరి 1, 2026 నుంచి, డిసెంబర్ 31, 2028 వరకు తలవెంట్రుకలు సేకరించుకోవాలని సూచించారు. వివరాలకు 9989364491సంప్రదించాలని కోరారు.

# కల తప్పిన కాటన్ మార్కెట్

## ప్రకటనలకే పరిమితమైన మార్కెట్ అభివృద్ధి పనులు

## అవస్థలు పడుతున్న అన్నదాత







**జూలూరుపాడు, మహా:** ప్రతి ఏట ఈ నెలలో తెల్ల బంగారం రాశులతో, అన్నదాతలు, బేరగాళ్లు, హమాలి శ్రామికుల హడావిడితో కళకళలాడే జూలూరుపాడు కాటన్ మార్కెట్ నేడు కల తప్పి వెలవెలబోతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వానికి అధిక ఆదాయ వనరుగా పేరొందిన జూలూరుపాడు ఉప మార్కెట్ ను శాశ్వత మార్కెట్ గా మార్చాలని, రైతుకార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిలపక్ష నాయకుల పోరాటాల ఫలితంగా ఎట్టకేలకు మండల కేంద్రంలో మార్కెట్ మంజూరి అయ్యింది. దీనిలో భాగంగా మార్కెట్ కు తొమ్మిది ఎకరాల ప్రభుత్వ భూమిని, అవసరమైన నిర్మాణ అభివృద్ధి పనుల కొరకు మూడు కోట్ల, తొమ్మిది లక్షల రూపాయల నిధులు మంజూరి అయినట్లు వైరాఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రకటించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి ఈ సీజన్ కే అందుబాటులోకి తెస్తామని ప్రకటించడం జరిగింది. కానీ నేటికీ అక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు ప్రారంభించలేదు. దీనివలన స్థిరమైన కొనుగోలు కేంద్రం లేక పరిసర ప్రాంత రైతులతోపాటు, సుదూర ప్రాంతాల నుండి వచ్చే అన్నదాతలు నానా అవస్థలు పడుతున్నారు. మరోపక్క పత్తి కొనుగోలుకు సరైన స్థలం లేక బేరగాళ్లు, ఎడతెరిపి లేని వర్షాల కారణంగా పత్తి ధర తగ్గి రైతులు, పని సరిగా లేక కార్మికులు పడుతున్న బాధ వర్ణనాతీతం. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి యుద్ధ ప్రాతిపదికన మార్కెట్ యార్డ్ అభివృద్ధి పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### సారపాక టూ ఏటూరు నాగారం వరకు..

## రహదారిని అభివృద్ధి చేయాలి

### ఎమ్మెల్యే పాయంకు, తహశీల్దార్‌కి ఐఎఫ్‌టీయూ వినతి..



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సారపాక క్రాస్ రోడ్ నుండి ఏటూరు నాగారం వరకు అధ్వానంగా మారిన ప్రధాన రహదారి అభివృద్ధి చర్యలు చేపట్టాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఆయన స్వగృహంలో కలసి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా ప్రజావాణి సందర్భంగా మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్‌కు కూడా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్‌డి నా సర్ పాషా మాట్లాడుతూ.. సారపాక%-%మణుగూరు%-%ఏటూరు నాగారం రహదారిపై నిత్యం బొగ్గు రవాణా, ప్రజా రవాణా, ఇసుక లారీలు, వందలాది వాహనాల రాకపోకలతో రోడ్డు పాడైపోయిందని అన్నారు. మొండికుంట అటవీ ప్రాంతంలో గుంతల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల రాపర్తి లక్ష్మి అనే మహిళకు గాయాలైన ఘటన గుర్తు చేశారు. త్వరలో జరగనున్న సమ్మక్క-సారలమ్మ జాతర దృష్ట్యా వెంటనే రహదారి మరమ్మతులు, రహదారి వెడల్పు పనులు చేపట్టాలని కోరారు. అలాగే మణుగూరు మండలం పరిధిలోని బుగ్గ-ఖమ్మం తోగు-బుడుగుల రహదారి, రేగులగండి, రాయన్నపేట, పెద్దిపల్లి, కూనవరం-సర్వాయి గుంపు రహదారులను సరిచేయాలని, రాయన్నపేట రహదారి పనులను ఐటీడీఏ మంజూరు చేసిన నిధులతో వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. చింతాలక్ష్మీనగర్ గ్రామానికి త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని, ఆదివాసీల పోడు భూములకు రక్షణ కల్పించాలని, అర్హులైన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు అంగోత్ మంగీలాల్, సాధనపల్లి రవి, నల్ల రమేష్, పెనుగొండ నాగార్జున, ప్రణయ్ పాల్గొన్నారు.

## ఆదివాసీ భవన్‌కు భూమిపూజ



**అశ్వాపురం.మహా:** మండల కేంద్రంలో గల చింతిర్యాల క్రాస్ రోడ్డు నందు మండల ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు నేతృత్వంలో ఆదివాసీలు అందరు సమిష్టిగా నిర్మించబోతున్న ఆదివాసీ భవన్ భూమి పూజ కార్యక్రమం సోమవారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ జి.అశోక్ రెడ్డి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసిలందరు ఐక్యంగా ఏర్పడి జేఏసీ తరుపున ఆదివాసీ భవనం ఏర్పడు చేసుకోవటం, అనేది నిజంగా గొప్ప విషయం అని కొనియాడారు. ఇదే స్పూర్తి తో ముందుముందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టి రాబోయే తరానికి ఆదర్శం కావాలని కోరారు.

## రేపు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్



**కూసుమంచి , మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఉదయం 10.00 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల అగ్రికల్చర్ అధికారి రామడుగు వాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలం లోని కూసుమంచి, గట్టుసింగారం, నాయకన్ గూడెం రైతువేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సదుపా యం కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో CCI కేంద్రాలలో ప్రత్తి విక్రయం ఏ విధంగా చేయాలి, కిసాన్ కపాస్ యాప్ ను ఏ విధంగా వినియోగించాలి, మొక్కజొన్న కొనుగోలు వంటి అంశాలపై మార్కెటింగ్, మార్క్ ఫెడ్ అధికారులతో అవగాహన కార్యక్రమం ఉందన్నారు. కావున రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోగలరని ఏఓ వాణి కోరారు.

## రారండోయ్ వేడుక చే(చూ)ద్దాం..!



**కూసుమంచి, మహా:** ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ... లెజండరీ లీడర్ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఈనెల 28వ తేదీన మంగళవారం నిర్వహించేందుకు ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడా సిద్ధం అయ్యింది. కాంగ్రెస్ నేతలు, పొంగులేటి అభిమానులు సేవా కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో ఉమ్మడిజిల్లాను హోరెత్తించేందుకు సిద్ధం అయ్యారు. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్ లను పురవీధుల్లో ఇప్పటికే ఏర్పాటు చేశారు. కాగా ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. ఉదయం 09 గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కటింగ్, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా నేలకొండపల్లిలో వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి బైక్ ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 09.30గంటలకు వరంగల్ క్రాస్ రోడ్డులో, ఉదయం 10గంటలకు కల్లూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో కేక్ కటింగ్ ఉంటుందన్నారు. ఉదయం 11 గంటలకు ముదిగొండ మెయిన్ సెంటర్ లో అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 11.30గంటలకు కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, మధ్యాహ్నం 12గంటలకు ఖానాపురంలోని శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని పొంగులేటి శీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలందరూ ఆయా ప్రాంతాల్లో జరిగే వేడుకలు, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఏసీబీ ఉచ్చులో వీఏఓ



## తహసీల్దార్ కార్యాలయంలో లంచం లావాదేవీ

### ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ ఉచ్చులో చిక్కిన వీఏఓ

**అశ్వారావుపేట, మహా:** ప్రభుత్వంతో పనులు చేయించుకోవడం ప్రజల హక్కు. కానీ ఆ హక్కును కొందరు ప్రభుత్వ ఉద్యోగులు డబ్బుగా మార్చుకోవడమే ఇప్పుడు అలవాటైపోయింది. ప్రజల రక్తం తాగుతూ లంచాలు ఆశించడం సిగ్గుచేటు. ఈ అవినీతి తీరుకు నిదర్శనంగా ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న గ్రామ పరిపాలనాధికారి (వీఏఓ) బానోత్ శ్రీనివాస్ నాయక్, లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు ఉచ్చులో చిక్కాడు. వేముకుంటకు చెందిన రైతు తన వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ విషయంలో లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితుడు ఫిర్యాదు చేయడంతో ఏసీబీ







డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో అధికారులు పక్కా ప్రణాళికతో ట్రాప్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఘటనపై ఏసీబీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పై అధికారుల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా విచారణ జరుగుతోందని తెలిపారు.

#### రూ.60 వేలు లంచం డిమాండ్

శ్రీనివాస్ నాయక్ మొత్తం రూ.60 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. మొదట రూ.10 వేలు డబ్బులు, రూ.30 వేలు ఫోన్‌పే ద్వారా తీసుకున్నారు. తరువాత మిగిలిన రూ.15 వేలు నగదు రూపంలో స్వీకరిస్తుండగా, ఏసీబీ అధికారులు ఉచ్చు వేసి వీఏఓను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆయన్ను అదుపులోకి తీసుకొని విచారణ ప్రారంభించారు.

#### అధికారుల తీరుపై ఆగ్రహం...

ప్రభుత్వం ఇచ్చే జీతం చాలదన్నట్టు, ప్రజల పనులకు లంచం ఆశించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేపుతోంది. ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకం కోల్పోయేలా అవినీతి అధికారుల ప్రవర్తన ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజల సేవ కోసం ఉన్నవారు ప్రజలనే వేధించడం సిగ్గుచేటు అని స్థానికులు మండిపడుతున్నారు.

#### ఏసీబీ హెచ్చరిక

ప్రభుత్వ పనుల కోసం ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే మా టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. లంచగొండ్లను బయటపెట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ స్పష్టం చేశారు.

## లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు

**ఖమ్మం ,మహా:** లాటరీ పద్దతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18,



ఎస్సీలకు 14, ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా, మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి, అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని, అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75, అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ, పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మిడ్ డే మీల్స్ కార్యక్రమం

**మణుగూరు, మహా:** మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం (మిడ్ డే మీల్స్) కార్యక్రమాన్ని పినపాక



శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్, లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్, లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ల సంయుక్త ఆధ్వర్యంలో భోజనం తెచ్చుకోలేని విద్యార్థుల కోసం ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గత సంవత్సరం నుంచి ఈ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం అమలవడంతో విద్యార్థుల హాజరు శాతం, అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పెరిగాయని, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎన్ సత్యప్రకాష్, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పెల్లారిశెట్టి హరిబాబు, రీజినల్ చైర్మన్ మొత్తాశెట్టి నాగేశ్వరరావు, విజన్ ప్రెసిడెంట్ బి సురేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ఎంపికలో అవకతవకలు

**జూలూరుపాడు, మహా:** మండల పరిధి కొమ్ము గూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ



ఇల్లు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని కొమ్ముగూడెం సిపిఎం పార్టీ గ్రామ శాఖ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ కమిటీలు స్థానిక అధికారులు గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు మొండి చెయ్యి చూపుతూ, అనర్హులను ఎంపిక చేస్తున్నారని అన్నారు. ఈ మేరకు సోమవారం కొమ్ముగూడెం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలలో గ్రామంలో జరుగుతున్న అవకతవకలపై ప్రజా దర్బారుర్ లో ఆర్డీఓ కి మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, పార్టీ గ్రామ శాఖ సభ్యులు భూక్య బిచ్చు, బానోతు రవి, శంకర్, రాములు పాల్గొన్నారు.

## కవి వీరబాబుకు మాతృ భాషాశ్రీ సేవా పురస్కారం

**నేలకొండపల్లి, మహా:** మండలంలోని అనాసా గారం గ్రామానికి చెందిన కవి చిలకబత్తిని వీరబాబు కు తెలుగు మాతృ భాషా శ్రీ సేవా పురస్కారంను అందించారు. తెలుగు కళారత్నాలు



సాంస్కృతిక సేవా సంస్థ, తెలుగు బాష కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ కవి సమ్మేళనం ను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వీరబాబు కు అవార్డు ను అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి, నిర్వహాకులు ఉషారాణి, యం.వీ.రత్నం పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థుల పాత్ర కీలకం

**అశ్వపురం, మహా:** సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి జగదాంబ సెంటర్ వరకు ప్ల కార్డ్స్



పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ రెడ్డి గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలను సేవిస్తే శారీరకంగా, మానసికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా ఎదురయ్యే సమస్యలు, చట్టాల ద్వారా పడే శిక్షలను వివరించారు.

# ధ్వంసమైన రహదారులపై బీఆర్ఎస్ ర్యాలీ

## రోడ్లు బాగుచేయకపోతే ఒక్క లారీ కదలనివ్వం.. మాజీ ఎమ్మెల్యే రేగా హెచ్చరిక






మణుగూరు, మహా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో ధ్వంసమైన రహదారులపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ.. ధర్నా నిర్వహించారు. తెలంగాణ భవన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు సాగింది. రోడ్లు బాగు చెయ్ %–% ప్రజల సమస్యలు పరిష్కరించు, రేవంత్ రెడ్డి అసమర్ధ పాలన నశించాలి.. అంటూ ర్యాలీలో పార్టీ నేతలు నినాదాలతో హోరెత్తించారు. ర్యాలీకి పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు నేతృత్వం వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా రహదారి నిధులు ఒక్క రూపాయి కూడా మంజూరు కాలేదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని, రేపటి నుంచి బీటీపీఎస్ రహదారి మరమ్మతులు చేయకపోతే ఒక్క లారీ కూడా కదలనివ్వమని హెచ్చరించారు. అలాగే సింగరేణి, బీటీపీఎస్, ఐటీసీ వంటి పెద్ద సంస్థలు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులు ఇస్తున్నప్పటికీ అవి ప్రజలకు ఉపయోగపడ కపోవడం దారుణమన్నారు. భద్రాద్రి జిల్లాకు వచ్చే 100 నుంచి 200 కోట్ల రూపాయల నిధులు ఎక్కడికి పోతున్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మహిళలు రోడ్లపై ఉన్న గుంతల్లో పడిపోతున్నారు, 12 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని చెబుతున్నారు కానీ అవి ఇంకా మణుగూరికి చేరలేదని ఆయన విమర్శించారు. రైతు చనిపోతే బీమా లేదు, రుణమాఫీ లేదు, పెన్షన్ లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేర్లతో డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి పరాకాష్టకు చేరిందని మండిపడ్డారు. ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ వెనక్కి తగ్గదు. రోడ్లు బాగుపడే వరకు ఈ పోరాటం ఆగదు.. అని స్పష్టం చేశారు. నరసింహారావు కుర్రి నాగేశ్వరరావు, వట్టం రాంబాబు, మడి వీరన్న, ముస్తఫా, మేకల రవి, ముద్దంగుల కృష్ణ, తాతా రమణా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో



బూర్గంపాడు మహా: బూర్గంపాడు మండలంలోని ప్రధాన రహదా రులన్నీ పాడైపోయి గుంతలపడి ప్రమాద క రంగా మారాయని ఆ రహదారులకు మరమ్మ త్తులు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో బూర్గంపాడులో రాస్తారోకో నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసన స భ్యులు, రేగా కాంతారావు పిలుపు మేరకు మం డలం లోని ప్రధాన రహదారులు పై ఏర్పడ్డ గుం తలు వెంటనే మరమ్మతు చేయాలని, బూర్గం పాడు మండల పార్టీ ప్రెసిడెంట్ గోపిరెడ్డి రమ ణా రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు చాలా ఇబ్బం దులు పడుతున్నారని ఆయన అన్నారు. బూ ర్గంపాడు మండలంలోని రహదారులను వెంట నే మరమ్మతులు చేయాలని ఆయన డిమాం డ్ చేశారు, ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్య కర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



ఖమ్మం,మహా: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామస్థులు తమ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరగలేదని, ఇండ్లు ఉన్నవారికి ఇళ్లను ఎంపిక చేశారని, దీనిపై విచారించి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం తగుచర్యలను చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



తిరుమలాయపాలెం ,మహా: రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన గోకినపల్లి శేషయ్య (70) బస్టాండ్ సెంటర్ సమీపంలో ఉన్న ఐవోబి బ్యాంకు లో ఫించన్ తీసుకోని ఇంటికి వెళుతుండగా వరంగల్ నుండి ఖమ్మం వైపు వెల్తున్న కారు శేషయ్య ను బలంగా ఢీకొట్టడంతో తలకు గాయమైంది. చికిత్స నిమిత్తం ఖమ్మం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు.మృతిడి ఇద్దరు కుమారులు, కూతురు,భార్య ఉన్నారు.కుమారుడు శంకర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పిఓ గారు చీకట్లోనే మగ్గుతున్నాం.. కరెంటు ఇప్పించరు



బూర్గంపహాడ్ మహా: బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పంచాయతీ ఇరవెండి పంచాయితీ పరిధిలో ఉన్న శ్రీరాంపురం ఎస్టీ కాలనీ చింత గుంపు గిరిజనులు చీకటిలోనే ఉంటున్నాం కరెంటు ఇప్పించండి అంటూ సోమవారం ఐటిడిఏ పిఓ రాహుల్ కు సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు సారపాక పట్టణ కార్యదర్శి.పేరాల శ్రీను ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. గత 25 సంవత్సరాల నుండి తాము ఇక్కడ జీవిస్తున్నామని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తమరి చొరవతో విద్యుత్ సౌకర్యం కల్పించుకోవాలని మంజూరు చేసిన అక్కడి అటవీ అధికారుల అడ్డంకి తో తమకు ఇబ్బందిగా మారిందని వాపోయారు. మీకు వచ్చిన మంజూరి పత్రాలు చూపించి విద్యుస్తంభాలు వేయించుకోవాలని బెదిరిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిరోజు చీకటిలోనే గుడ్డ దీపాల వెలుగులలో ఉంటున్నామని తెలిపారు. స్పందించిన పిఓ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆశ వర్కర్ కరెంటు సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కాదా శ్రీరాంపురం ఎస్టీ కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఐటిడిఏ పిఓ రాహుల్ ల ఘనతేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కాలనీ పెద్దమనిషి చూడే చంద్రయ్య చింత గుంపు పెద్దమనిషి వేటి లక్ష్మయ్య ఇరు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కమిషన్ల కోసం పనిచేసే మంత్రులను భర్తరఫ్ చేయాలి




ఖమ్మం, మహా: తెలంగాణ రాష్ట్రంలో కమిషన్ల కోసమే పనిచేసే మంత్రులను బర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రథయాత్ర సోమవారం ఖమ్మం చేరుకుంది. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేయని వారు నేడు మంత్రులుగా కమీషన్ల కోసమే పని చేస్తున్నారని వారిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికై 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ప్రైవేటు పరిశ్రమల్లో స్థానికులకు 95శాతం ఉద్యోగాలు కల్పించేలా చట్టం చేయాలన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో 25శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు. రాజీవ్ యువవికాసం పేరిట 5 లక్షల మంది నిరుద్యోగులకు వ్యక్తిగత రుణాలు ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలన్నారు. అంబేద్కర్ అభయహస్తం పేరిట దళితులకు 12 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధికార ప్రతినిధి గౌర బీరప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు మొత్కూరి వెంకటాచారి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గంట్యాల నరసింహారావు, కార్యదర్శి నూనె భాస్కరరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్.కె జానీ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగంతో యువత పెడదారులు

### గేటుకారేపల్లిలో డీవైఎఫ్ఐలో చేరిన యువకులు

కారేపల్లి, మహా: యువతకు ఉద్యోగ ఉపాధి చూపాల్సిన పాలకులు ఆ దిశగా ఆలోచించక పోవటంతో నిరుద్యోగంతో విసుగు చెందిన యువత పెడదారులు పట్టుతున్నారని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లినరేష్, జిల్లా కార్యదర్శి బద్దు మధు, సహాయకార్యదర్శి ఆదెర్ల వినయ్ లు అన్నారు. సోమవారం గేటుకారేపల్లిలో ఆదెర్ల వినయ్ ఆధ్వర్యంలో యువకులు డీవైఎఫ్ఐలో చేరారు. వీరికి డీవైఎఫ్ఐ నాయకులు సంఘ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ యువతకు విద్య, ఉద్యోగం, ఉపాధి కోసం డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. దేశభక్తిగల సంఘంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను చైతన్యం చేయటంలో ముందుందన్నారు. రాజ్యాంగబద్దంగా క్రమశిక్షణతో ముందుకు వెళ్తున్న డీవైఎఫ్ఐ పట్ల యువకులు ఆకర్షితులు అవుతున్నారన్నారు. గేటుకారేపల్లిలో డీవైఎఫ్ఐ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుంట విజయ్, కార్యదర్శిగా కాకాటి పవిత్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ పాషా మండల కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్, నాయకులు వేపె వంశీ, మేకల బాబు, చెంచు ఈశ్వర్, నాగవరపు చందు, ఉప్పెల అఖిల్, పెరిక ప్రేమ్ కుమార్, బాణాలపల్లి చందు, మర్రి రాకేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, అభినందన ఆశయాల పర్యటన

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

- కూలీల కష్టానికి విలువ - కొత్త పనిముట్లు పంపిణీ
- వేలేరుపాడుకు బస్సు సర్వీస్ ప్రారంభం - ప్రజలతో ప్రయాణం చేసిన ఎమ్మెల్యే
- నేషనల్ స్థాయి చదరంగం విజేత భవ్యశ్రీకి అభినందన
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ - ఇల్లు లేని వారికి ప్రభుత్వం అండ





**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఒక్కరోజు పర్యటనలో కూలీలతో కలిసి మాట్లాడి, ప్రజలతో బస్సులో ప్రయాణించి, విద్యార్థిని ప్రోత్సహించి, ఇళ్లకు పునాది వేసిన జారె పర్యటనకు స్థానికులు మంచి స్పందన ఇచ్చారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకోవడమే కాకుండా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం తమ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ కూలీలకు కొత్త పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ – కూలీలు తక్కువ కష్టంతో ఎక్కువ పని చేయగలిగేలా ఈ పనిముట్లు ఉపయోగపడతాయి. కూలీల చెమట దేశాన్ని నిలబెడుతుంది. వారి కష్టానికి విలువ ఇవ్వడం మా బాధ్యత అన్నారు. అశ్వారావుపేట బస్టాండ్ నుంచి వేలేరుపాడు మండల కేంద్రానికి కొత్త బస్సు సర్వీస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ప్రయాణికులతో కలిసి బస్సులో కూర్చుని కొంతదూరం ప్రయాణం చేసిన ఎమ్మెల్యే జారె, ప్రజల కష్టాలు తెలుసుకోవాలంటే కుర్చీ మీద కూర్చోవడం కాదు, బస్సులో కూర్చోవాలి అంటూ వ్యాఖ్యానించారు. నియోజకవర్గ ప్రజలకు రవాణా సౌకర్యం అందించేందుకు మరిన్ని సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు.

### నేషనల్ చదరంగం విజేత భవ్యశ్రీకి అభినందన

మండల కేంద్రానికి చెందిన కేశిబోయిన వీరాంజనేయులు, రమాదేవి దంపతుల కుమార్తె భవ్యశ్రీ చదరంగం (చెస్) పోటీల్లో నేషనల్ స్థాయికి ఎంపికైన సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆమెను సన్మానించారు. ప్రతిభకు ప్రభుత్వ ప్రోత్సాహం లభిస్తే గ్రామీణ విద్యార్థులు దేశానికి పేరు తీసుకొస్తారు. భవ్యశ్రీలాంటి పిల్లలు మా గర్వకారణం అన్నారు. ఆమె భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయికి చేరుకునేందుకు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పునాది

గుమ్మడవల్లి కొత్తూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జారె, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆకాశాన్నీ తాకే భవనాలు కట్టడం కంటే పేదవాడికి గుడిసె కట్టడం గొప్ప పని అని వ్యాఖ్యానించారు.

## యువకుడు ఆత్మహత్య



**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, నర్సింహుల గూడెం గ్రామంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన కొక్కిరేణి ఎర్రయ్య తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాలు కారణం అని తెలుస్తోంది. సమాచారం తెలుసుకున్న కూసుమంచి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలలో తొలి రోజు 37 నామినేషన్లు

**ఖమ్మం, మహా:** ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయ భవనంలో సోమవారం జరిగిన ఎన్నికల నామినేషన్ల దాఖలు కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. తొలి రోజు మొత్తం 37 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో సహాయ కార్యదర్శి పదవికి ఒకటి, కోశాధ్యక్షుడు పదవికి ఒకటి, సెంట్రల్ ఈసీకి ఒకటి, అగ్రికల్చరల్ మోటార్ శాఖకు మూడు, మిర్చి శాఖకు నాలుగు, ఎగుమతి శాఖకు మూడు, దిగుమతి శాఖకు 24 నామినేషన్లు స్వీకరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి పి.బి. శ్రీరాములు, అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు సోమ నరసింహారావు, సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య, కోశాధ్యక్షుడు తల్లాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గేటుకారేపల్లి సమస్యలపై ప్రజావాణిలో వినతి



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం గేటుకారేపల్లిలో వీధిల్కెట్లు, డ్రైనేజీ సమస్యపరిష్కారించాలని కోరుతూ డీవైఎఫ్ఐ గ్రామ శాఖ ఆధ్వర్యం సోమవారం మండల కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. రాత్రి సమయంలో వీధి లేట్లు లేక పోవటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరుగుతున్నాయని వినతిలో తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక పోవటంతో వర్షపు నీరు ఇండ్లలో నిల్వ ఉండి వ్యాధులకు కారణమవుతుందని తెలిపారు. గేటుకారేపల్లిలో సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో పీ. శ్రీనివాసరావు, తహసీల్దార్ అనంతుల రమేష్ లను కోరారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్‌కుమార్, నాయకులు గడ్డం దిలీఫ్, కాకాటి పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఖిల్లా పునరుద్ధరణకు ముందడుగు



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరంలోని చారిత్రాత్మక ఖిల్లా పునరుద్ధరణ కార్యక్రమాన్ని తుమ్మల యుగంధర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. తుపాకుల యలగోండా స్వామి పర్యవేక్షణలో 19వ డివిజన్ సభ్యులు పాల్గొని ఖిల్లా పరిసరాల్లో శుభ్రత చర్యలు చేపట్టారు. "స్వచ్ఛ ఖమ్మం – క్లీన్ ఖమ్మం" పేరుతో సోమవారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో యువత, స్థానిక ప్రజలు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. నగర చారిత్రక వారసత్వాన్ని సంరక్షించడమే తమ లక్ష్యమని తుమ్మల యుగంధర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం ఖిల్లా పాత వైభవాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యమని, పౌరుల సహకారం కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఖిల్లా శుభ్రత, పునరుద్ధరణ చర్యలకు తోడ్పడిన తుమ్మల యుగంధర్ బృందానికి స్థానికులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాలు పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి, మహా:** మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు.వైద్యుల హాజరు పట్టిక, రోగుల నమోదు పుస్తకాలను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్యులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ వైద్యశాలను ఆశ్రయించిన రోగులకు పూర్తి వైద్య సౌకర్యాలు అందించాలని,ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని ప్రతిరోజు పరిశీలించాలని సూచించారు.అనంతరం నిర్మాణ పనుల్లో ఉన్న బాలికల నర్సింగ్ కళాశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కళాశాల నిర్మాణ సిబ్బందిని నాణ్యత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు.ప్రారంభానికి సిద్ధంగా ఉన్న 100 పడకల ముగింపు పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదే చెన్నారావు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వన సమరక్షణ సమితి సభ్యులకు ట్రాక్టర్ పంపిణీ




**సత్తుపల్లి, మహా:** జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఐ.ఎఫ్.ఎస్ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలంలోని నీలాద్రి అర్బన్ పార్క్,చంద్రాయపాలెం వన సమరక్షణ సమితి (వి.ఎస్.ఎస్) సభ్యులకు రూ.11 లక్షల విలువైన ట్రాక్టర్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డా" మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్రాక్టర్ ను సమితి సభ్యులు రాజీన్ని.సురేష్ కుమార్,పండ్ల. బాబులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా"మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ వన సమరక్షణ సమితులు అటవీ పరిరక్షణతో పాటు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని,వన వనరులను సమాజానికి, పర్యావరణ అభ్యున్నతికి వినియోగించుకోవాలని సూచించారు. సమితి సభ్యుల అభివృద్ధికి ప్రభుత్వం,అటవీ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని తెలిపారు. ప్రతి సభ్యుడు మరింత చెలిమిగా, నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారిని వాడపల్లి మంజు, అటవీ రేంజ్ అధికారిని స్నేహలత,జి.ఉమా,డి.ఆర్.ఓ ఎం.ఆర్.పి రావు,ఎఫ్.ఎస్.ఓ లు నాగరాజు,అరుణ్ కుమార్, కొండారెడ్డి,భాస్కర్,రమేష్, వేణుమాధవ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మహా పత్రిక
ann తెలుగు

## అవినీతి రహిత ఏరియాగా తీర్చిదిద్దాలి



**భద్రాద్రి బ్యూరో, మహా:** అవినీతి రహిత సింగరేణి కొత్తగూడెం ఏరియాగా తీర్చిదిద్దాలని అందుకు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సింగరేణి ఏరియా జిఎం శాలెం రాజు అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్, ఎం.షాలేం రాజు పాల్గొని ప్రసంగించారు. సింగరేణి ఉద్యోగులందరూ నీతి నిజాయితీ నిబద్ధతతో పని చేయాలని అన్నారు. సింగరేణిలో ఐటి ఆధారిత సిస్టమ్స్ ద్వారా అవినీతికి తావులేకుండా నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. అలాగే కొత్తగూడెం ఏరియాలో ప్రతి ఒక్కరూ లాలూచి పడకుండా కచ్చితమైన నియమ నిబంధనలు పాటిస్తూ అవినీతి నిర్మూలనకు కృషి చేస్తూ సంస్థ పురోగాభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రతీ ఫైల్ ను కూడా అలసత్వంతో ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిస్తూ కొత్తగూడెం ఏరియాని అవినీతి రహిత ఏరియాగా తీర్చిదిద్దాలని అందుకు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ ప్రతినిధి ఉమాయిన్, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జివి.కోటి రెడ్డి, డిజిఎం (పర్సనల్)జివి.మోహన్ రావు, ఇతర విబాగల అధిపతులు అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మద్యం టెండర్ల డ్రా ప్రక్రియ





**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మద్యం టెండర్ల డ్రా ప్రక్రియ కొలహాలంగా ప్రశాంతంగా విజయవంతంగా ముగిసింది. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో మద్యం దుకాణాల కేటాయింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ పాటిల్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ విధానంలో డ్రా నిర్వహించామని ప్రతి దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తిచేశామని పేర్కొన్నారు.కార్యక్రమం మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో, వీడియో రికార్డింగ్‌తో, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో స్పష్టమైన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించబడిందని తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు అందగా 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని కలెక్టర్ వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్స్ ఫీజులు చెల్లించి షాపుల స్థాపనకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు. మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు సమయాలు పరిమితులు తప్పనిసరిగా పాటించాలని వాటిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఎక్సైజ్ శాఖ ప్రధాన లక్ష్యం ఆదాయం సమీకరణతో పాటు మద్యం నియంత్రణలో చట్టబద్ధమైన పద్ధతులను పాటించడం అని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరంచంద్, సంబంధిత శాఖాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా కుమ్మర సంఘం మండల కన్వీనర్ గా గంగాధర్



**దమ్మపేట,మహా:** తెలంగాణా రాష్ట్ర కుమ్మర సంఘం (టి.కె.ఆర్.ఎస్.) దమ్మపేట మండల కన్వీనర్ గా గంగాధర శ్రీనివాసరావు ,కో కన్వీనర్ గా కంభంపాటి వెంకటేశ్వరరావు (బాబు) లను నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్వసభ్య సమావేశంలో టి.కె.ఆర్.ఎస్. జిల్లా అద్యక్షులు బాడిశ శంకరరావు అద్యక్షతన పాల్వంచ పట్టణంలో సోమవారం జరిగిన సమావేశానికి రాష్ట ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశ్వరరావు ,మహిళా మండలి రాష్ట్ర అద్యక్షులు మల్లెల ఉషారాణి ముఖ్య అతిధులు గా విచ్చేశారు. ఈ సందర్బంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో ని 23 మండలాల నుండి కన్వీనర్ ,కో కన్వీనర్ లను ఈ నాటి సమావేశంలో నియమించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో దమ్మపేట మండలానికి గంగాధర శ్రీనివాసరావు ,కంభంపాటి వెంకటేశ్వరరావు లను సభాముఖంగా నియమించారు. ఈ సందర్భంగా కన్వీనర్ గంగాధర్ మాట్లాడుతూ జిల్లా అద్యక్షులు శంకర్రావు ఆద్వర్యంలో నియమించబడటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ,తనపై పెట్టిన బాద్యతను సంపూర్ణంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలలో తిరిగి గ్రామ శాఖ కమిటీ లను ఏర్పాటు చేసి జిల్లా కు నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సోమవరపు శ్రీనివాసరావు ,సెగ్గం వెంకటేశ్వరరావు ,నూతులపాటి నర్సయ్య , సెగ్గం నాగేశ్వరరావు , తదితరులు హాజరయ్యారు.

## అకాల వర్షాలతో పంట నష్టం జరగవద్దు



**ఖమ్మం,మహా:** తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి పత్తి, ధాన్యం, మొక్క వంటి పంటల కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 2 రోజుల పాటు తుఫాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతుల కొరత ఎక్కడైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు సివిల్ సప్లై కమీషనర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజొన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ పంటను కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్ లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కల్లాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలని అన్నారు. రైతులకు నష్టం కలగవద్దు అని పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని, బోర్డర్ జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మన దగ్గర పంట అమ్ముకోకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఆర్టీఓ వెంకటరమణ, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ సునీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## చేసే పనిలో నీతి నిజాయితీ ఉండాలి

**భద్రాద్రి బ్యూరో, మహా:** మన చేసే ప్రతీ పనిలో నీతి నిజాయితీ పారదర్శకత అవసరమని దాని ద్వారా సంస్థ, రాష్ట్రం దేశం కూడా అభివృద్ధి చెందుతుందని డైరక్టర్(ఆపరేషన్స్)ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(ఈఅండ్ఎం)ఎం.తిరుమలరావులు అన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఈ నెల 27 నుండి వచ్చేనెల 2వ తేదీ వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు డిపార్ట్మెంట్లు సింగరేణి సూపర్ బజార్ లు సింగరేణి విద్యాసంస్థలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జిఎం(ఈ అండ్ఎం) విజిలెన్స్ కే.ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమానికి డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ, తిరుమలరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబరరావు, సిఎంఓఏఐ కార్పొరేట్ అధ్యక్షుడు ఎస్.వెంకటా చారి, జిఎం(పర్సనల్)ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, విజిలెన్స్ ఆఫీసర్లు, అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

## మత్తు వ్యసనం జీవితం అంధకారం



**టేకులపల్లి - మహా:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో సంపత్ నగర్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు బోడు ఎస్సై పి.శ్రీనివాస్ రెడ్డి గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలను సేవిస్తే శారీరకంగా, మానసికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా ఎదురయ్యే సమస్యలు, చట్టాల ద్వారా పడే శిక్షలను వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు గానీ, వ్యక్తుల సమాచారం గానీ తెలిస్తే స్థానిక పోలీసులకు గానీ, 100 నంబర్‌కు డయల్ చేసి తెలుపాలన్నారు. జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్న పోలీస్ శాఖకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫలించిన తుమ్మల కృషి

**ఖమ్మం, మహా:** అపర భగీరథుడు వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలించింది. ఖమ్మం నగర ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఆయన సంకల్పంకు అడుగులు పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం నగరానికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు శాశ్వత పరిష్కారం కోసం రూ.200 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జీవో నెంబర్.747 తేదీ 25.10.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు రూపకల్పనతో ఖమ్మం కార్పొరేషన్ ప్రజల కల సాకారం చేసిన అపర భగీరథుడిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖ్యాతి పెరిగింది. ఆయన తపనతో ఈ ప్రణాళిక రూపుదిద్దుకోగా, పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం నగరానికి అద్భుత స్థాయిలో నీటి సరఫరా వ్యవస్థను రూపొందించారు. నగరానికి సంవత్సరమంతా నిరంతరంగా మంచినీరు అందించేలా ప్రణాళిక రూపొందించారు. మున్నేరు నది నుంచి ఎనిమిది నెలలపాటు నీటి సరఫరా జరుగుతుండగా, వేసవి నెలల్లో పాలేరు జలాశయం నుంచి నీరు అందించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ విధంగా రెండు వనరుల ఆధారంగా ఖమ్మం నగరానికి నిరాటంకంగా రక్షిత నీటి సరఫరా జరిగేలా ముందు చూపుతో ప్రణాళికలు చేశారు. గతంలో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా త్రీ టౌన్ కు నీరుగతంలో నగరంలోని త్రీ టౌన్ ప్రాంతాలకు దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా నీటి సరఫరా నిర్వహించబడేది. ఇప్పుడు ఆ వ్యవస్థను మరింత విస్తరించి ఆధునిక సదుపాయాలతో అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఇప్పటివరకు ఖమ్మం నగరానికి ప్రధానంగా లకారం ట్యాంకు నుంచే నీటి సరఫరా కొనసాగుతోంది. అయితే, నగర విస్తరణతో పాటు జనాభా పెరగడంతో ప్రస్తుతం ఉన్న వనరులు పూర్తిస్థాయిలో సరిపోవడం లేదు. దీనికి పరిష్కారంగా కొత్త పైపులైన్ వ్యవస్థలు, ఫిల్టర్‌బెడ్‌లు, పంప్‌హౌస్‌లు నిర్మించే ప్రణాళిక సిద్ధమవుతోంది. రక్షిత మంచినీటి సమస్యకు ఈ ప్రాజెక్టు శాశ్వత పరిష్కారాన్ని అందించడమే కాకుండా, భవిష్యత్‌లో ఖమ్మం నగర అభివృద్ధికి పునాది వేయనుంది. మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణలో కూడా ఈ ప్రణాళిక కీలక పాత్ర పోషించనుంది. గతంలో మంత్రిగా ఉన్నప్పటి నుంచే ఖమ్మం నగర అభివృద్ధి పట్ల తుమ్మల నాగేశ్వరరావు గారు చూపిన చిత్తశుద్ధి, నిరంతర కృషి ఈరోజు ఫలితాలుగా మారాయి. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చే దిశగా



ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకోవడం పట్ల నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల చూపిన చొరవ, కృషి ఫలితంగా కాంగ్రెస్ సర్కారు 200 కోట్లు కేటాయించిందని, ఖమ్మం నగర ప్రజలు ముఖ్య మంత్రికి, మంత్రి తుమ్మల కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# పెన్షనర్ల బకాయిలు చెల్లించకుంటే ఆందోళనలు ఉధృతం




**ఖమ్మం సిటీ, మహా:** పెన్షనర్ల బకాయిలను సత్వరం చెల్లించకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ఎస్ జిపిఏటి ఆధ్వర్యంలో జరిగిన పెన్షనర్ల ధర్నాలో పలువురు వక్తలు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల వివక్షాపూరిత వైఖరిని అవలంభిస్తుందని –ఆర్థిక ఇబ్బందులకు గురి చేసి వారి మరణాలకు కారణమవుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) పిలుపు మేరకు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్ లో పెన్షనర్లు ధర్నాను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద –సంఖ్యలో పెన్షనర్లు తరలి రాగా ధర్నాను ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి వి.మేరీ ఏసుపాదం ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య “అధ్యక్షతన జరిగిన ధర్నా లో పెన్షనర్ల సంఘాల నేతలు ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు మాట్లాడుతూ పెన్షనర్ల బకాయిలు చెల్లింపులో ప్రభుత్వ విధానం సరిగ్గా లేదన్నారు. దాదాపు 18 మాసాలుగా ఉద్యోగ విరమణ చేసిన ఏ ఒక్కరికి ఉద్యోగ విరమణ బకాయిలు చెల్లించలేదంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఉద్యోగ విరమణ బకాయిలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పలువురు పెన్షనర్లు తనువు చాలించారని తెలిపారు. ఉద్యోగ విరమణ తర్వాత వచ్చిన డబ్బుకు –సంబంధించి పెన్షనర్లకు పలు ప్రణాళికలు ఉంటాయని వారి ఆశలు, ఆలోచనలపై ప్రభుత్వం నీల్లు చల్లటమే కాకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్మును సైతం ప్రభుత్వాలు వాడుకుంటున్నాయని ఆరోపించారు. పోరాడితే తప్ప సమస్యలు పరిష్కారం కావని బహుముఖ పోరాటాలకు పెన్షనర్లు సిద్ధం కావాలని వక్తలు పిలుపునిచ్చారు. పెద్ద పెద్ద గుత్తేదారులకు ఇతర అవసరాలకు కోట్లు ఖర్చు చేస్తున్న –రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు దాచుకున్న సొమ్ము ఇచ్చేందుకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. పెన్షనర్లు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని ప్రభుత్వం ముందు ఎటువంటి డిమాండ్స్ ఉంచడం లేదని కేవలం తాము దాచుకున్న సొమ్ము తమకు రావాల్సిన ఉద్యోగ విరమణ బకాయిలు ఇవ్వమంటున్నా పాలకులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. సమస్య పరిష్కారానికి సంఘటిత ఐక్య పోరాటాలే మార్గమని – ఆందోళనను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అందుకు ప్రతి ఒక్క పెన్షనర్ సిద్ధం కావాలని కోరారు. –అనంతరం కలెక్టరేట్లో డిఆర్వో పద్మశ్రీకి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. విజయ్, మాజీ ప్రధాన కార్యదర్శి వి. మనోహర్రాజు, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె కరీం, టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి ఆవుల అశోక్, విశ్రాంత అధ్యాపక సంఘ నాయకులు ఎ. విద్యాసాగర్, మార్కెట్ కమిటీ ఉద్యోగ సంఘ నాయకులు జల్లా – వెంకటేశ్వర్లు, ఎస్జిపిఏటి జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఐవి భాస్కరాచారి, శ్యాంసుందర్, జి. లక్ష్మయ్య, భద్రయ్య తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుర్రాల శ్రీనివాసరావు, పెదమళ్ల సత్యనారాయణ, కె. శరత్బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు, బోజడ్ల కృష్ణకుమారి, తాడి అంజలి, లక్ష్మి సుజాత, అన్నమ్మ, రాధాకృష్ణమూర్తి, ప్రసాదరావు, నాగప్రసాద్, కృష్ణారావు, సుధాకర్, రామనాథం, –పుల్లయ్య, సుధాకర్, ఎండి హుస్సేన్, వెంకటప్పారావు, ఆళ్ల రామారావు, దుగ్గినేని శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నరకయాతనగా గుంతల రోడ్లు

- వెంటనే మరమ్మతులు చేయాలని బిఆర్ఎస్ డిమాండ్
- గుంతలతో నిండిన రోడ్లపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం
- 22 నెలల్లో ఒక్క కొత్త రోడ్డు వేయని కాంగ్రెస్ ప్రభుత్వం: మెచ్చా నాగేశ్వరరావు
- ప్రజల ఇబ్బందులు చూసి స్వయంగా గుంతలు పూడ్చిన బిఆర్ఎస్ యువకులు





**అశ్వారావుపేట/ములకలపల్లి మహా :** ములకలపల్లి మండల కేంద్రంలోని రోడ్ల దుస్థితిపై బిఆర్ఎస్ నేతలు సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు, అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. గుంతలతో నిండిపోయిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేసిన రోడ్లే ఇవాళ ఉన్నాయి. కానీ ఈ 22 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క కొత్త రోడ్డు వేయలేదు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులు కూడా సగం దాకా వదిలేశారు అని ఆరోపించారు. వర్షాల వల్ల రోడ్లు దెబ్బతిన్నా వాటిని పూడ్చే బాధ్యత ప్రభుత్వానిదేనని, కానీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు తట్టుకోలేక జగన్నాధపురం గ్రామంలో బిఆర్ఎస్ యువకులు తమ సొంత ఖర్చుతో గుంతలను పూడ్చిన విషయం గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యేల పరిస్థితి కూడా దయనీయమైందని, నిధుల కొరతతో వారు అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోతున్నారని విమర్శించారు. వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**రోడ్ల దుస్థితిపై ప్రజల ఆగ్రహం**

ములకలపల్లి మండలంతో పాటు పరిసర గ్రామాల్లో రోడ్లు బీభత్సంగా మారాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే మట్టి, ఎండలో ధూళితో ప్రయాణం కష్టమైపోతోందని వారు చెబుతున్నారు.

**జగన్నాధపురం యువకుల సేవాభావం**

ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చూసి జగన్నాధపురం గ్రామంలోని బిఆర్ఎస్ యువకులు స్వయంగా రోడ్ల గుంతలు పూడ్చి ఆదర్శంగా నిలిచారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వమే స్పందించాలన్న హితవు కూడా వారు ఇచ్చారు.

## మహిళా హక్కులకై కదం తొక్కిన ఐద్వా







**సత్తుపల్లి,మహా:** ఐద్వా డివిజన్ మహాసభలను సత్తుపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల భవనం నుండి కల్పతరువు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకురాలు ఎన్.హైమావతి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఈ సభలో అమరవీరులు మల్లు. స్వరాజ్యం,చిట్యాల.ఐలమ్మ,కొండపల్లి.దుర్గాదేవి చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐద్వా రాష్ట కార్యదర్శి మల్లు. లక్ష్మి మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం ఎందరో నాయకులు పోరాటం చేశారని,మహిళా సంఘాల పోరాట ఫలితంగా ఎన్నో హక్కులను సాధించుకున్నారని లక్ష్మి అన్నారు. ప్రతి మహిళకు రెండు లక్షల డ్వాక్రా రుణాలు, 33 లక్షల మందికి ఇండ్ల స్థలాలు లేవని నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదని లక్ష్మి అన్నారు. విద్య,వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ప్రతి ఒక్కరికి అందుబాటులోనికి తీసుకురావాలని మహిళలకు 33% రిజర్వేషన్ అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి.పద్మ,ఐద్వా జిల్లా నాయకులు జొన్నలగడ్డ.సునీత,శీలం.కరణ గుడిమెట్ల. రజిత, తన్నీరు. కృష్ణవేణి, చెరుకు. రత్నకుమారి, మిట్టపల్లి.నాగమణి,రాణి రుద్రమదేవి, తదితర మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెరువులో పురుగుమందు కలిపిన దుండగులు



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం మాధారం చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు పురుగుమందు కలిపిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. దీనికి సంబంధించి మత్స్యకారులు సోమవారం కారేపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. మత్స్యకారులతో పడని వారు ఈ దుర్ఘటనకు పాల్పడి ఉంటారని బాధితులు తెలిపారు. చెరువులో చేపలు మృతితో రూ.10లక్షలు నష్టం వాటిల్లినట్లు వారు పేర్కొన్నారు. బాధితుల పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై బ్కెరు గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు రాములమ్మ



**కారేపల్లి, మహా :** సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు చీమలపాడు చెందిన చెవుల రాములమ్మ(68) సోమవారం మృతి చెందారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రాచబంటి పుల్లయ్య అత్తగారైన రాములమ్మ వయోభారంతో బాధపడుతున్న ఆమె తుడిశ్వాస విడిచారు. మృతదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర సందర్శించి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో భూస్వాములకు వ్యతిరేకంగా,పోడు సమస్య, కూలి పెంపు పై జరిగిన పోరాటాలలో సీపీఐ(ఎం) కు అండగా ఉంటూ రాజీ లేకుండా వ్యవహరించారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు రాచబంటి పుల్లయ్య, మద్దెల నాగయ్య, మన్నెం బ్రహ్మయ్య, ఎర్రిపోతు భద్రయ్య,యనమనగండ్ల రవిబాబు, అజ్మీర శోభన్ బాబు, వల్లబోయిన కొండలరావు, భూక్య శ్రీను, మాలోతు హనుమ, రామకోటి పాల్గొన్నారు.

## సింగరేణి విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభం



**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది అక్టోబర్ 27 నుంచి నవంబర్ 2 వరకు నిర్వహించే విజిలెన్స్ వారోత్సవాలను మణుగూరు ఏరియాలో సోమవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా అన్ని గనులు, జీఎం కార్యాలయం, సింగరేణి పాఠశాలతో పాటు వివిధ విభాగాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఏరియా జిఎం దుర్గం రాంచందర్ మాట్లాడారు. విజిలెన్స్ మన అందరి బాధ్యత అనే నినాదంతో నిర్వహిస్తున్న విజిలెన్స్ వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అవినీతి అనేది క్యాన్సర్ కన్నా ప్రమాదకరమని, అవినీతి రహిత సింగరేణికి బాధ్యతగా మనమందరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ సలగల రమేష్, ఎస్ఓ టు జిఎం శ్రీనివాస చారి, అధికారులు సిహెచ్ రాంబాబు, అనురాధ, ప్రవీణ్ కుమార్, తిరుపతి, సింగ్ శ్రీనివాస్, పి రమేష్ శ్రీనివాసరావు, సురేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు గుడ్‌బై..



**మణుగూరు, మహా :** మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌కి చెందిన 50 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్‌లో చేరాయి. ఈ కార్యక్రమం మణుగూరు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో ఉత్సాహంగా జరిగింది. కొత్తగా కాంగ్రెస్‌లో చేరిన వారికి స్వాగతం పలుకుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తున్నామన్నారు. గృహలక్ష్మీ, రైతు భరోసా, చెరువుల పునరుద్ధరణ వంటి పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరికీ గౌరవం, రక్షణ, అభివృద్ధి పట్ల భరోసా కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్ కండువాలు కప్పి కొత్తగా చేరిన కుటుంబాలను కాంగ్రెస్ లోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు పిరినాకి నవీన్, కూచిపూడి బాబు, పగిడేరు మాజీ సర్పంచ్ తాటి భిక్షం, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్ల గుంతల సెల్ఫీలతో రేగా





**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి జిల్లా పరిధిలోని పలు నియోజకవర్గాల్లో జాతీయ రహదారులు అధ్వానంగా మారాయి. కొత్తగూడెంతో పాటు పినపాక, అశ్వరావుపేట, భద్రాచలం, ఇల్లందు నియోజకవర్గాల్లో ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతల వల్ల ప్రమాదాలు జరగడంతో పాటుగా ప్రయాణికుల ప్రాణాలు పోయే అవకాశం ఉందని పేర్కొంటూ గత కొద్ది రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గుంతల వద్ద నిలబడి సెల్ఫీలతో పోరాటం చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఆయన చేస్తున్న పోరాటం పట్ల ప్రజలు నుంచి మంచి స్పందన లభించడంతో పాటు ప్రశంసిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను మరమ్మతులు చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తూ ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతల వల్ల వాహనాలు రిపేర్లకు గురి కావడంతో పాటు ప్రయాణికుల శరీర భాగాలకు సైతం రిపేర్లు వస్తున్న దుస్థితి నెలకొనడంతో ఈ విషయాన్ని గమనించిన రేగా రోడ్ల గుంతలను పూడ్చాలని సెల్ఫీలతో సమరం చేస్తూ ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా చేస్తుండడాన్ని ప్రజలు ప్రశంసిస్తూ దటీజ్ రేగా అంటూ... పలువురు పేర్కొంటున్నారు.

## చింతకాని తహసీల్దార్‌కు వినతి పత్రం

**చింతకాని,మహా:** చింతకాని తాహాసిల్దార్ ఆఫీస్ లో గ్రీన్ వెన్స్ డే లో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు పెద్దమండవ నుంచి ఇసుక రావటానికి పెను భారంగా మారిందని, అధిక వ్యయం చెల్లించాల్సి వస్తుందని పేర్కొన్నారు. చిన్న మండవ మున్నేరు నుంచి ఇసుక తీసుకెళ్తే లబ్ధిదారులు తక్కువ వ్యయంతో లబ్ధి పొందుతారని కావున ఇసుక తోలేటందుకు ప్రవేట్ రైతులు తమ భూమి నుంచి ఎలాంటి రుసుము లేకుండా ఇవ్వటానికి అంగీకరిస్తూ వినతి పత్రాన్ని ఇచ్చారు అని అందజేశారు. ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు కూపన్స్ సకాలంలో అందట్లేదని ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తుల శ్యాంసుందర్, సిలివేరు సైదులు, మండల ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు చాట్ల చంద్రం,ఎస్సీ సెల్ మండల కార్యదర్శి తడికమల్ల రమేష్,శ్రీను, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయులు సమ్మేళనం

**ఖమ్మం సిటీ, మహా:** ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ విశ్రాంత ఉపాధ్యాయులు ఖమ్మం ఉమ్మడి ఖమ్మం జిల్లా ద్వితీయ ఆత్మీయ సమ్మేళనం సోమవారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ ఘనంగా జరిగింది . 1974 నుండి పనిచేసి విశ్రాంతి పొందిన ఉపాధ్యాయునీ , ఉపాధ్యాయులు అందరూ కలిసి ఏర్పాటు చేసు కొని పాత స్నేహ సంబంధాలు , నెమర్ వేసుకున్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గిరిజన సంక్షేమ శాఖ డిడిటిడబ్ల్యూ ఖమ్మం నారీ విజయలక్ష్మి , గతములో ఖమ్మం జిల్లా లో సూపరిడెంట్ గా పనిచేసి విశ్రాంతి పొందిన శ్రీ కామేశ్వర రావు , శ్రీ వసంతరావురిటైర్డ్ డిడిటిడబ్ల్యూ , గతములో ఐటిడిఏ బీసీమ్ యందు ప్రాజెక్ట్ మానిటరింగ్ ఆఫీసర్ గా పనిచేసి విశ్రాంతి పొందిన శ్రీ నరసింహమూర్తి మొదలగు వారు హాజరై ఉన్నారు. ఈ సమావేశానికి 150 రిటైర్ అయిన ఉపాధ్యాయులు హాజరయ్యారు

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయండి

**నేలకోండపల్లి, మహా:** సిపిఐ శతాబ్ది వేడుకల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాడనికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ మండల కార్యాలయంలో మండల కౌన్సిల్ మరియు ముఖ్య కార్యకర్తల సమవేశం ను రాయల మాధవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ.... సిపిఐ వందేండ్ల చరిత్రను, నిర్వహించిన ఉద్యమాలను చేపట్టిన ప్రజా పోరాటాలను వాడవాడలో, గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన అనేక ప్రజా పోరాటాలను చేసి విజయాలను అందించిన సిపిఐ వందేల్లా ఘన చరిత్ర నేటి తరానికి, ఇంటింటికి, గడపగడపకు అందించటంతో పాటు యువతరంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించడమే శతాబ్ది ఉత్సవాల ముగింపు లక్ష్యమన్నారు. అఖిలభారత స్థాయి సిపిఐ 100 ఏళ్ల ముగింపు ఉత్సవాలను మన ఖమ్మం లో నిర్వహించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన విద్యుత్ సర్క్యులర్ తెలంగాణ రైతులకు మరణశాసనం

**కొణిజర్ల, మహా:** కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 9 న రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించిన విద్యుత్ సంస్కరణల సర్క్యులర్ అమలు జరిగితే తెలంగాణ రాష్ట్ర రైతులకు మరణశాసనం అవుతుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం సంక్రాంతి రామచంద్రయ్య భవన్ లో దారగాని రాములు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం కొణిజర్ల మండల మహాసభ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు కు విద్యుత్ పంపిణీ అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల సర్క్యులర్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. గత ఇరవై సంవత్సరాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు వ్యవసాయ రంగం కు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్ నగదు బదిలీ లోకి మార్పు చేయాలని ప్రయత్నాలు ఉన్నాయి అని అన్నారు, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల చిన్న, సన్నకారు రైతులకు అత్యంత ప్రమాదకరం గా ఉంటుంది అని విద్యుత్ సంస్కరణల సర్క్యులర్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తిరస్కరించాలని కోరారు.

## తెలంగాణా కుమ్మర సంఘం అశ్వారావుపేట మండల కన్వీనర్‌గా మద్దిరాల కృష్ణ



**అశ్వారావుపేట, మహా :** తెలంగాణా రాష్ట్ర కుమ్మర సంఘం (టి.కె.ఆర్.ఎస్.) అశ్వారావుపేట మండల కన్వీనర్‌గా మద్దిరాల కృష్ణను, కో-కన్వీనర్‌గా మోదుంపరపు చెన్నారావును నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్వసభ్య సమావేశం సోమవారం పాల్వంచ పట్టణంలో జిల్లా అధ్యక్షుడు బాడిశ శంకరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశ్వరరావు, మహిళా మండలి రాష్ట్ర అధ్యక్షులు మల్లెల ఉషారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లాలోని 23 మండలాలకు కన్వీనర్, కో-కన్వీనర్‌ల నియామకాన్ని ఈ రోజు అధికారికంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంలో అశ్వారావుపేట మండలానికి మద్దిరాల కృష్ణ, మోదుంపరపు చెన్నారావు లను సభాముఖంగా ప్రకటించారు. అనంతరం కొత్త కన్వీనర్ మద్దిరాల కృష్ణ మాట్లాడుతూ, జిల్లాధ్యక్షుడు శంకరరావు ఆధ్వర్యంలో బాధ్యత లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తనపై పెట్టిన నమ్మకానికి తగిన విధంగా కృషి చేస్తానని హామీ ఇస్తూ, త్వరలోనే గ్రామ శాఖ కమిటీలను ఏర్పాటు చేసి జిల్లా కమిటీకి నివేదిక సమర్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి కడియాల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఊట్లపల్లిలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు



**అశ్వారావుపేట, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి. రోహిత్ రాజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు చైతన్యం – డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అశ్వారావుపేట పోలీసుల ఆధ్వర్యంలో ఊట్లపల్లి గ్రామంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో మాట్లాడిన అధికారులు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వలన వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సామాజికంగా కలిగే అనర్థాలను వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామస్థుల్లో డ్రగ్స్ నిర్మూలనపై చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువతతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి



**నేలకొండపల్లి, మహా :** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ ఉద్యమించాలని మాల మహానాడు జిల్లా నాయకులు బైరం సుందర్రావు పిలుపునిచ్చారు. మండలం లోని రామచంద్రాపురంలో సోమవారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ట కు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రాజ్యంగ ఫలాలను ప్రతీ ఒక్కరూ అందుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ పిల్లలను విద్యలో అగ్రగామిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను అందుకుని ఆర్థిక స్వాలంభన సాధించాలని పేర్కొన్నారు. చదువు వలనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. అందుకు . ఉదాహారణ అంబేద్కర్ ను చూపాలని సూచించారు. విద్యతోనే ఏదైనా "సాధించవచ్చునని అన్నారు. విగ్రహం ఏర్పాటు కు ముందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా నాయకులు బైరం దినేష్కుమార్, సంఘం ప్రతినిధులు కొదమగుండ్ల దావీద్, పెరుమాళ్ల సోమయ్య, యం.ప్రకాషం, కొదమగుండ్ల ప్రకాష్, కె.స్వామిదాసు, కళ్యాణ్, కె.బాబు, దారా దీనయ్య, జక్కయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కాలయాపన చేయకుండా ఉద్యోగాల భర్తీ చేపట్టాలి

**బూర్గంపహాడ్ మహా :** ఐ టి సి పి ఎస్ పి డి సారపాక పరిశ్రమలో ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషను పెట్టి ఇప్పటికే సంవత్సరం గడిచినప్పటికి ఇంకా పెండింగ్ లో నే ఉందని, కాలయాపన చేయకుండా ఉద్యో గాల భర్తీ వెంటనే చేపట్టాలని ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనే రామారావు, యారం పిచ్చిరెడ్డి లు డిమాండ్ చేశారు. సోమవారం ఐ టి సి జనరల్ మేనే జర( హెచ్ ఆర్ )కి ఐఎన్టీయూసీ, మిత్రపక్షాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి, మిత్రపక్షాల అ ధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనే రామారావు, యారం పిచ్చిరెడ్డిలు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు కోసం కార్మికులను మభ్యపెడుతూ ఆనాడు నోటిఫికేషన్ పెట్టి ఇప్పటికీ సంవత్స రం గడిచిపోయినప్పటికీ ఉద్యోగాలు భర్తీ చే యకపోవడం ఇది ముమ్మాటికి గుర్తింపు సం ఘం ఎన్నికల స్టంట్ అని వారు ఆరోపించారు. దీనికి వత్తాసు పలుకుతున్న మార్వాడి ముసు గులో ఉన్న కార్పొరేట్ యాజమాన్యం ఇక నైనా సిగ్గు తెచ్చుకుని వెంటనే ఉద్యోగాలు భర్తీ చే యాలని వారు పేర్కొన్నారు.